వైఎస్సార్ సీపీని ఆదరించాలి

● జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ



మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాదరెడ్డి, పక్కన బూచేపల్లి వెంకాయమ్మ

దొనకొండ: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం..అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీని ఆదరించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపునిచ్చారు. స్థానిక నాలుగు రోడ్ల ప్రాంతంలో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రుల స్వాముల తిరునాళ్ల సందర్భంగా మంగళవారం రాత్రి ఆమె దొనకొండకు విచ్చేసి ఆలయంలో పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ప్రభను తిలకించి మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని గుర్తు చేశారు. గతంలో వర్షాలు లేక పంటలు పండక వలసబాట పట్టి ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారని, ప్రస్తుతం అలాంటి సమస్యలు లేకుండా సమృద్ధిగా వర్షాలు పడటంతో పాడి పంటలు సమృద్ధిగా పండుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అఖండ మెజార్టీతో గెలుపొంది మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. తన తండ్రి బూచేపల్లి సుబ్బారెడ్డి 2004-2009 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని, అనేక అభివృద్ధి పనులకు బాట వేశారని గుర్తు చేశారు. 2009-14 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నానని, నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబాన్ని ఆదరించారని శివప్రసాదరెడ్డి గుర్తు చేశారు. ముందుగా వారికి కార్యకర్తలు పూలమాలలతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ కర్నాటి ఆంజనేయరెడ్డి, గొంగటి పోలిరెడ్డి, నూనె వెంకటరెడ్డి, కాలూరి రమణయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

దొనకొండ: 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. స్థానిక శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల వారి తిరునాళ్ల సందర్భంగా మండల మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, పెదన్నపాలెం సర్పంచ్ మిందాల నాగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ప్రభను మంగళవారం రాత్రి తిలకించి మాట్లాడారు. ఎమ్మెల్యేకు ముందుగా పూలమాలలతో స్వాగతం పలికారు. ఆలయంలో పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మా నమ్మకం..మా భవిష్యత్తు అనే కార్యక్రమంలో భాగంగా వలంటీర్లు, గృహ సారథులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి ప్రజలతో మాట్లాడి ప్రభుత్వ సంక్షేమం గురించి వివరించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతోందన్నారు. టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని, వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు మళ్లీ బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యేను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. జిల్లా యూత్ విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, వైస్ ఎంపీపీలు వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, స్థానిక సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

దొనకొండ: స్థానిక ఒబ్బాపురం గ్రామానికి చెందిన బత్తుల పార్వతి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల కోసం సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, వార్డు సభ్యులు బొందల రాజు, పాకనాటి దానం సమక్షంలో రూ.10 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. పంచాయతీ కార్యదర్శి పి.కృష్ణమూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ బిలాల్ పాల్గొన్నారు.

ప్రజాపక్షపాతి సీఎం జగనన్న

● ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్



మహిళకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

దర్శి టౌన్: ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. దర్శి పట్టణం 4వ సచివాలయం పరిధిలో పుట్టబజారు, టెలిఫోన్ కార్యాలయం వెనక వైపు బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నివాసానికి వెళ్లి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధిని వివరించారు. రాబోవు ఎన్నికల్లో మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని దీవించి రుణం తీర్చుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. వారికి అందిన లబ్ధి బ్రోచర్స్ అందించారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే అధికారులు, పాలకుల చుట్టూ నెలల తరబడి తిరగాల్సి వచ్చేదని, నేడు జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉంటే నేరుగా లబ్ధి వారి నివాసాలకే అందుతున్న విధానాన్ని వివరించారు.

దీర్ఘకాలిక సమస్య తీర్చాలని వినతి

దర్శి పట్టణంలోని సర్వే నంబర్ 804లో 3.80 సెంట్లు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రభుత్వ భూమిగా నమోదైందని, నాటి నుంచి ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నివాసాలు అమ్ముకోవాలన్నా లేదైనా రుణం తీసుకుని పిల్లల చదువులు, పెళ్లిళ్లకు ఉపయోగించుకోవాలన్నా పడరాని పాట్లు పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఎదుట స్థానికులు వాపోయారు. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే తహసీల్దార్ శ్రవణ్‌కుమార్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్య గురించి వివరించారు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ గోళ్లపాటి సుధా అచ్చయ్య, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, జిల్లా రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కౌన్సిలర్లు వీసీ రెడ్డి, మోహన్‌బాబు, బాబు, నారాయణరెడ్డి, దారం వాసుదేవరెడ్డి, యర్రయ్య, కట్టికోట హరీష్, అన్నవరపు రవి, శేషం రమణయ్య, కోటయ్య, ఎస్.శ్రీనివాసరెడ్డి, కిక్కి రమణారెడ్డి, పాణేం రహమాన్, అంబటి వెంకటేశ్వరరెడ్డి, మిల్లర్ బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, సొసైటీ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మురళి, డీఈ కరీం, ఏడీఈ పిచ్చయ్య, ఏఈ ప్రసాద్, హౌసింగ్ ఏఈ షాకీర్, వీఆర్‌ఓ మురళి పాల్గొన్నారు.

రైతులు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలి



సాగర్ నీటికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి

కురిచేడు: మిరప రైతులు తమ నోటికాడికొచ్చిన పంట చేతి కందకుండా పోతోందని తనకు మొరపెట్టుకోవడంతో రెండు జిల్లాల అధికారులు, మంత్రులతో మాట్లాడి ఒక్క తడికి సాగర్ నీరు తెచ్చినట్లు దర్శి శాసనసభ్యుడు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ తెలిపారు. కాలువకు నీరు రావడంతో బుధవారం ఆయన వచ్చి నీటికి పూలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ మండలంలో మిరప పంట సాగు చేసిన రైతులు, కౌలు రైతులు నీటిని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేవలం పది రోజులు మీ కోరిక మేరకు నీటిని కష్టపడి తీసుకొచ్చామని వివరించారు. అధికారులు కూడా రైతులు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు సహకరించాలని సూచించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో సమావేశమై హౌసింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. అసైన్‌మెంట్ కమిటీలో పేదలకు స్థానం కల్పించి పట్టాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు త్వరితగతిని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ షేక్ నాగూల్‌మీరాను ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆదేశించారు. సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్ సైదా, ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, వైవీ సుబ్బయ్య, మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, ఇందూరి సుబ్బారెడ్డి, కొలూరి నర్సింహులు, జీవీ రత్నం, పోలెబోయిన పెద్ద పెద్దయ్య, గొట్టిపాటి బాలకోటయ్య, పెద్దయ్య, వెంకట నారాయణ, కాశయ్య పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

● వసతి దీవెన కింద మార్కాపురం నియోజకవర్గ విద్యార్థులకు రూ.5.18 కోట్లు విడుదల



చెక్కు విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఐడియల్ డిగ్రీ కళాశాలలో వసతి దీవెన చెక్కును బుధవారం విడుదల చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. మార్కాపురం నియోజకవర్గంలోని 98 కళాశాలల్లో 5414 మంది విద్యార్థులకు రూ.5,18,25,000 నిధులను ప్రభుత్వం విడుదల చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు వినియోగించుకుని చదువులో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ అరుణకుమారి, ఐడియల్ కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్, డైరెక్టర్ హరిప్రసాద్, వసతి గృహ సంక్షేమ అధికారులు పిచ్చయ్య, వెంకయ్య, దేవసేన కుమార్, కాశీరత్నం, కాశయ్య, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలను అభివృద్ధి బాట పట్టించిన సీఎం జగన్



సర్పంచ్ శైలజను సన్మానిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

త్రిపురాంతకం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దూపాడు పంచాయతీ సర్పంచ్ ఎనిబెర శైలజ రాష్ట్ర ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుకు ఎంపికైనందున బుధవారం సన్మాన సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సేవలు ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. అత్యుత్తమ సేవలందించినందుకు గ్రామ సర్పంచ్ శైలజకు ఈ అవార్డు లభించడం అభినందనీయమన్నారు. జెడ్పీటీసీ మాకం జాన్‌పాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధి పథంలో ఉన్నాయనేందుకు దూపాడుకు అవార్డు రావడం నిదర్శనమన్నారు. దళితులకు సముచిత స్థానం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనీయుడన్నారు. సన్మాన గ్రహీత, సర్పంచ్ ఎనిబెర శైలజ మాట్లాడుతూ ప్రజలు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు సహకారంతో ఉత్తమ పంచాయతీ అవార్డు లభించిందన్నారు.

అడిగిన వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

త్రిపురాంతకం: రైతులకు అవసరమైన వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా అందిస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సత్యనారాయణ తెలిపారు. వేసవిలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. త్రిపురాంతకం విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా వెంటనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మండలంలో క్షేత్రస్థాయి పరిశీలన చేసి రైతులతో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుపై మాట్లాడినట్లు పేర్కొన్నారు. గతంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కావాలంటే రికమెండేషన్ లెటర్స్ తీసుకుని డీడీలు చెల్లించి రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని ఎస్‌ఈ గుర్తు చేశారు. నేడు పరిస్థితులు మారాయని వివరించారు. జిల్లాలో అత్యధికంగా త్రిపురాంతకం మండలంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాల్సి ఉందని, వాటిని వెంటనే ఏర్పాటు చేసేందుకు రైతులతో మాట్లాడగా పంట పొలాల్లో పైర్లు ఉన్నందున ఈ నెలాఖరు, వచ్చే నెల మొదటి వారంలోపు మొత్తం బిగించుకుంటామని రైతులు తెలిపారని వివరించారు.









రూ.3 లక్షల విలువైన డ్రిప్ తీగ చోరీ

పుల్లలచెరువు: మండలంలోని నరజాముల తండాలో 3 లక్షల రూపాయల విలువ చేసే డ్రిప్ తీగను చోరీ చేసిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. తండాకు చెందిన పి.లక్ష్మానాయక్ తనకున్న 5 ఎకరాల పొలంలో డ్రిప్ వేసుకుని పంటలు సాగు చేస్తున్నాడు. పంటలు చివరికి రావడంతో పొలం బాగు చేయాలనే ఉద్దేశంతో డ్రిప్ తీగెను పక్కన పెట్టుకున్నాడు. బుధవారం ఉదయం పొలం వెళ్లి చూసే సరికి తీగ లేకపోవడంతో దొంగలు తీసుకెళ్లారని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు లక్ష్మానాయక్ తెలిపారు. సుమారు 3 లక్షల రూపాయల మేరకు నష్టం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.







కష్టపడితే అద్భుతాలు సాధించవచ్చు


ఎమ్మెల్యే కేపీని సన్మానిస్తున్న మధుసూదన్, రమేష్‌బాబు

మార్కాపురం: విద్యార్థులు కష్టపడి చదివితే అద్భుతాలు సాధించవచ్చని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో బుధవారం కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు-భవిష్యత్తు ప్రాణాళికలు-విజయ మార్గాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. జావ ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ రంగాల ఉపాధితో పాటు బ్యాంకింగ్, నేవి, ఎయిర్‌ఫోర్స్, మెడికల్, ట్రాన్స్‌ఫోర్ట్, డిఫేన్స్, ఇండస్ట్రీస్, తదితర రంగాల్లో 500 లకు పైగా సర్వీస్ అందించే అవకాశాలు ఉన్నాయన్నారు. రోటీన్‌కు భిన్నంగా ఒక లక్ష్యాన్ని ఏర్పుచుకుని చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మధుసూదన్ శాస్త్రి, డైరెక్టర్లు వీఆర్‌కే ప్రసాద్, జీఎల్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

తాళ్లూరు: కార్యదర్శులు వేసవి కాలంలో ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రత్యేక సమస్యలపై దృష్టి సారించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు కోరారు. స్థానిక ఎంపీపీ చాంబర్‌లో బుధవారం ఆయన గ్రామ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో తాగు నీటి ఎద్దడిపై, వీధిలైట్లు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలు తీసుకొచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరారు. జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఎంపీడీఓ వజ్జా శ్రీనివాసరావు, జెసీఎస్ కన్వీనర్ యాడిక శ్రీనివాసరెడ్డి, సర్పంచి వలి పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

బేస్తవారిపేట: మండలంలో ఐదు వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ చెన్నకేశవ రెడ్డి తెలిపారు. బేస్తవారిపేట సచివాలయ-1 పరిధిలో బీసీ (మహిళ), సచివాలయ-2లో ఎస్సీ, చెట్టిచర్ల బీసీ (మహిళ), పందిళ్లపల్లెలో ఓసీ (మహిళ), బీసీ జనరల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ, మే 2న ఇంటర్వ్యూలు, 3న నియామక పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ప్లేట్లు పంపిణీ

కంభం: మండలంలోని కందులాపురం గ్రామ పంచాయతీ పూసల బజారులో అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు బహుజన పరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు దాసరి యోబు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు చేతుల మీదుగా బుధవారం ప్లేట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ శివనాయక్ పాల్గొన్నారు.

ఘనంగా అంకాళ పరమేశ్వరి తిరునాళ్ల

కురిచేడు: మండలంలోని ఎన్ఎస్‌పీ అగ్రహారంలో వేంచేసి ఉన్న అంకాళ పరమేశ్వరి అమ్మవారి తిరునాళ్ల బుధవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్లు చేసి నివేదించారు. అమ్మవారి ఉత్సవమూర్తికి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, అన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రికి విద్యుత్ ప్రభలు నిర్మించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో బైకిస్టు మృతి

యర్రగొండపాలెం: మండలంలోని మెట్టబోడు తండా వద్ద ఆగి ఉన్న బోర్‌వెల్ బండిని మోటారు బైక్ ఢీకొన్న ఘటనలో బైక్ నడుపుతున్న యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన బుధవారం జరిగింది. పుల్లలచెరువు మండలం కొమరోలు గ్రామానికి చెందిన కె.చిన్న అంజి (26) బైక్‌పై యర్రగొండపాలెం వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న సమయంలో మెట్టబోడు తండా వద్ద హైవేపై నిలిచి ఉన్న బోరు బండిని ఢీకొట్టాడు. అంజికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని వైద్యం కోసం నరసరావుపేటకు తరలిస్తున్న సమయంలో మార్గంమధ్యలో మృతి చెందాడని ఎస్‌ఐ జి.కోటయ్య తెలిపారు.

జగనన్న వసతి దీవెన చెక్కు ప్రదర్శన


వసతి దీవెన చెక్కు ప్రదర్శిస్తున్న అధికారులు

దర్శి టౌన్: దర్శి నియోజకవర్గం పరధిలోని జగనన్న వసతి దీవెన చెక్కును బుధవారం స్థానిక గౌతమి డిగ్రీ కళాశాలలో ప్రదర్శించారు. నియోజకవర్గంలో రూ.62.01 లక్షలు నిధులు మంజూరైనట్లు ఏఎస్‌డబ్ల్యూఓ షేక్ రబియా బేగం తెలిపారు. హెచ్‌డబ్ల్యూఓలు జనార్దన్‌రెడ్డి, రజనీకుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.











